సాక్షి విశాఖపట్నం

ఆదివారం । 16 । ఏప్రిల్ । 2023



సునాబెడా జట్టు విజయం

ఆహ్వాన ఫుట్‌బాల్ పోటీలు శనివారం రైల్వేస్టేడియంలో ప్రారంభమవగా తొలి మ్యాచ్‌లో సునాబెడా విజయం సాధించింది. 8లో



లక్ష్యానికి లింగ భేదం అడ్డుకాదు

లక్ష్యం సాధించడానికి లింగ భేదం అడ్డు కాదని వైద్యులైన ముగ్గురు హిజ్రాలు నిరూపించారని మేయర్ అన్నారు. 10లో



మహోద్యమంలా పాదయాత్ర

స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా శనివారం నిర్వహించిన ఉక్కు సంకల్ప మహా పాదయాత్ర మహోద్యమంలా సాగింది. 10లో



శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

అందరికీ అందుబాటులో ఇసుక... పారదర్శక విధానంలో ప్రభుత్వం నిర్దేశించిన ధరకే నాణ్యమైన ఇసుక...

విశాఖపట్నం జిల్లాలో నియోజకవర్గాల వారీగా రీజనబుల్ రవాణా ఛార్జీలతో కలిపి టన్నుకు ప్రభుత్వం నిర్దేశించిన ఇసుక ధరల వివరాలు ప్రక్కన ప్రకటిస్తున్నాం. జిల్లాలో ఇంతకన్నా ఎక్కువ ధరకు ఎవరైనా మీమీ నియోజకవర్గాల్లో అమ్మితే SEB ఫోన్ నెంబర్ - 08933-228221 కు ఫిర్యాదు చేయండి.. ఎవరైనా ఇంతకన్నా ఎక్కువ ధరకు అమ్మితే 2 లక్షల వరకు జరిమానా, 2 ఏళ్ల జైలు శిక్ష.. రెండూ విధిస్తారు. అన్ని రీచ్‌ల వద్ద ఇసుక గరిష్ఠ అమ్మకపు ధర టన్నుకు రూ. 475/- మాత్రమే...


నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర	నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర
భీమిలి	రూ.1,160/-	విశాఖపట్నం నార్త్	రూ.1,400/-
విశాఖపట్నం ఈస్ట్	రూ.1,400/-	విశాఖపట్నం వెస్ట్	రూ.1,400/-
విశాఖపట్నం సౌత్	రూ.1,400/-	గాజువాక	రూ.1,400/-

★ రాష్ట్రవ్యాప్తంగా ఇసుక మరింత తక్కువ ధరకు అందేలా అన్ని ఓపెన్ రీచ్‌లు అందుబాటులోకి వచ్చాయి..
★ ఇసుక బ్లాక్ మార్కెటింగ్, ట్రాన్స్ పోర్టర్ల సిండికేట్ లకు చెక్ పెడుతూ ఆన్ లైన్‌లో, ఆఫ్ లైన్ తో పాటు గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా ఇసుక బుకింగ్ మరియు డోర్ డెలివరీ సదుపాయం..
★ www.andhrasand.com ద్వారా ఇసుక ఆన్‌లైన్ లో బుక్ చేసుకునే సదుపాయం కల్పించిన JPVL సంస్థ..
★ అందరికీ అందుబాటు ధరలో నాణ్యమైన ఇసుక పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ నెంబర్ 14500
వినియోగదారుల కోసం హెల్ప్ లైన్ నెంబర్ 97000 09944

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గనులు మరియు భూగర్భ శాఖ

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విద్యుత్, అటవీ పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ, గనులు, భూగర్భ వనరుల శాఖామాత్యులు



న్యూస్‌రీల్

ఎక్కడి బోట్లు అక్కడే..

మహారాణిపేట(విశాఖ దక్షిణ): తూర్పు తీరంలో చేపల వేట నిలిచిపోయింది. శనివారం అర్ధరాత్రి నుంచి ఎక్కడ బోట్లు అక్కడే ఉండిపోయాయి. పది నెలల పాటు సముద్రంలో మత్స్య సంపద వేట కోసం అవిశ్రాంతంగా వేట చేస్తున్న మత్స్యకారులకు రెండు నెలల పాటు విశ్రాంతి దొరికింది. శనివారం నుంచి 61 రోజుల పాటు వేటను ప్రభుత్వం నిషేధం విధించిన సంగతి విదితమే. మళ్లీ జూన్ 15వ తేదీ నుంచి చేపల వేట మొదలవుతుంది. విశాఖ జిల్లాలో 24 కిలోమీటర్ల తీర ప్రాంతం, 15 మత్స్యకార గ్రామాలు, 30 ఫిష్ లాండింగ్ కేంద్రాలు ఉన్నాయి. జిల్లాలో 688 మరపడవలు, 1,272 మోటారు, 428 సంప్రదాయ ఇంజన్ లేని తెప్పలు ఉన్నాయి. వేట నిషేధం సమయంలో సంప్రదాయ ఇంజన్ లేని తెప్పలు మాత్రమే చేపలు పట్టేందుకు అవకాశం ఉంది. శనివారం అన్ని కేంద్రాల్లో ఇన్స్యూమరేషన్ జరుగుతుందని మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ జి.విజయ తెలిపారు.

నేడు పనిచేయనున్న సౌకర్యం కేంద్రాలు

డాబాగార్డెన్స్: జీవీఎంసీ సౌకర్యం కేంద్రాలు ఆదివారం కూడా పనిచేస్తాయని జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2023–24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆస్తి, ఖాళీ స్థలాల పన్నులపై 5 శాతం రాయితీని ప్రభుత్వం కల్పించిందని, ఈ అవకాశం ఈ నెల ఆఖరిలోగా చెల్లించిన వారికే వర్తిస్తుందని తెలిపారు. ఆదివారం సెలవు అయినప్పటికీ ప్రజల సౌకర్యార్థం జీవీఎంసీ అన్ని జోనల్ కార్యాలయాల్లో గల సౌకర్యం కేంద్రాలతో పాటు, ప్రధాన కార్యాలయంలోని సౌకర్యం కేంద్రం కూడా పనిచేస్తుందని తెలిపారు. పన్ను చెల్లింపుదారులు gvmc.gov.in/cdma.ap.gov.in ఆన్‌లైన్ ద్వారా గాని, పేటీఎం ద్వారా గాని నగదు/డెబిట్/క్రెడిట్ కార్డుల ద్వారా చెల్లించవచ్చన్నారు.

ఆర్టీసీ 'చందనోత్సాహం'

- 23న అప్పన్న చందనోత్సవానికి ఆర్టీసీ పక్కా ఏర్పాట్లు
- ఈ ఏడాది 160 స్పెషల్ బస్సులు సిద్ధం
- వీటిలో కొండపైకి 56 ఉచితంగా నడపాలని నిర్ణయం
- 9 ప్రధాన ప్రాంతాల నుంచి సర్వీసులు



సాక్షి, విశాఖపట్నం: అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే సింహాద్రి అప్పన్న చందనోత్సవానికి ఆర్టీసీ ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది. ఈ చందనోత్సవానికి రాష్ట్రం నలుమూలల నుంచే కాదు.. తెలంగాణ, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ తదితర రాష్ట్రాల నుంచి భక్తజనం పోటెత్తుతుంది. ఈనెల 23న జరగనున్న అప్పన్న ఉత్సవానికి రెండు లక్షల మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నారు. వీరిలో సుమారు 80 వేల మంది బస్సుల్లో ప్రయాణిస్తారని ఆర్టీసీ అధికారులు భావిస్తున్నారు. వీరి కోసం విజయనగరం–అడవివరం, పాతపోస్టాఫీసు/ఆర్కే బీచ్–అడవివరం, తగరపువలస/భీమిలి–అడవివరం, మారికవలస/ పీఎంపాలెం–అడవివరం, అనకాపల్లి–గోశాల, చోడవరం/మాడుగుల/కొత్తకోట –గోశాల, గాజువాక/సింధియా–గోశాల, కొత్తవలస/దేవరాపల్లి–గోశాల, ద్వారకా బస్‌స్టేషన్–గోశాలలకు వెరసి తొమ్మిది ప్రధాన ప్రాంతాల నుంచి స్పెషల్ బస్సులను తిప్పనున్నారు. వీటిలో 56 బస్సులను ఉచిత సర్వీసులుగా నడపనున్నారు. సింహాచలం దేవస్థానం నడిపే బస్సులకు ఇవి అదనం. ఈనెల 23 తెల్లవారుజామున 2 నుంచి అర్ధరాత్రి 12 గంటల వరకు ఈ బస్సులను నడపనున్నారు.

ఎక్కడ నుంచి ఎన్ని బస్సులు?

ప్రాంతం	బస్సులు
విజయనగరం-అడవివరం	20
పాతపోస్టాఫీసు/ఆర్కేబీచ్-అడవివరం	20
తగరపువలస/భీమిలి-అడవివరం	10
మారికవలస/పీఎంపాలెం-అడవివరం	15
అనకాపల్లి-గోశాల	10
కొత్తవలస/దేవరాపల్లి-గోశాల	20
చోడవరం/మాడుగుల/కొత్తకోట-గోశాల	20
గాజువాక/సింధియా-గోశాల	20
ఆర్టీసీ కాంప్లెక్స్-పాతపోస్టాఫీసు/ఆర్కేబీచ్-గోశాల	25
మొత్తం	160

గతేదాదికంటే ఎక్కువ సర్వీసులు

గత సంవత్సరం చందనోత్సవానికి 120 ప్రత్యేక బస్సులను ఆర్టీసీ నడిపింది. ఈ ఏడాది మరో 40 అదనంగా అంటే 160 బస్సులను నడపనుంది. గత చందనోత్సవం కంటే ఈ దఫా భక్తుల సంఖ్య కూడా అధికంగా ఉండవచ్చని భావిస్తున్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని స్పెషల్ బస్సుల సంఖ్యను పెంచుతున్నారు.

24 గంటలూ అందుబాటులో సిబ్బంది



చందనోత్సవం సందర్భంగా బస్సుల్లో ప్రయాణించే భక్తులకు అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలూ తీసుకుంటున్నాం. అన్ని పాయింట్లలోనూ 24 గంటలూ అధికారులను, సిబ్బందిని అందుబాటులో ఉంచుతున్నాం. ఇప్పటికే వీరితో సమావేశం నిర్వహించాం. భక్తులు ఎండబారిన పడకుండా గోశాల, అడవివరం, సింహాచలం కొండపై టెంట్లు ఏర్పాటు చేస్తున్నాం. అక్కడ మంచినీటి సదుపాయాన్ని కల్పిస్తున్నాం. చందనోత్సవానికి వచ్చే భక్తులు ఆర్టీసీ సేవలను వినియోగించుకోవాలని కోరుతున్నాం.

– బలిజి అప్పలనాయుడు,
ఇన్‌చార్జి డీపీటీవో, విశాఖ జిల్లా

నగరాభివృద్ధే ధ్యేయం

జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ



మేయర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ

డాబాగార్డెన్స్: మహా విశాఖ నగరాభివృద్ధే ధ్యేయంగా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటానని జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ పేర్కొన్నారు. శనివారం జీవీఎంసీ కమిషనర్‌గా ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సాయికాంత్‌వర్మ మీడియాతో మాట్లాడుతూ గ్రేటర్ విశాఖ మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించడం చాలా సంతోషంగా ఉందని వెల్లడించారు. తనకు ఈ బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విశాఖ నగర పౌరులకు మంచి చేసేందుకు అందరి సహకారంతో ముందుకు వెళ్తానని చెప్పారు. జీవీఎంసీలో అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగించడమే గాక విశాఖ నగరాభివృద్ధికి దోహదపడే అన్ని చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. నగరాభివృద్ధికి మంచి ఫీడ్ బ్యాక్ ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా పెండింగ్‌లో ఉన్న పలు ఫైల్స్‌పై సంతకాలు చేశారు. కమిషనర్‌ను అదనపు కమిషనర్లు డాక్టర్ వై.శ్రీనివాసరావు, డాక్టర్ వి.సన్యాసిరావు, ఎస్.ఎస్. వర్మ, ప్రధాన ఇంజనీరు రవికృష్ణరాజు, పలువురు అధికారులు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.

అప్పన్నను దర్శించుకున్న జీవీఎంసీ కమిషనర్

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామిని శనివారం జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ దర్శించుకున్నారు. ఆలయంలోని కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకుని బేడా ప్రదక్షిణ చేశారు.

SELECTION TEST
COACHING FOR IIT-JEE & NEET
SSC/ICSE/CBSE : 17th April, 2023
TEST CENTRES
ASCENT CLASSES
1. Opp. Sampat Vinayaghar Temple Visakhapatnam.
2. NSTL Family Gate, NAD Jn., Vsp
3. Opp:MVV City, Plot No.34, Sakina Hill View Layout, P.M. Palem, Vsp
Exam Timings:10:00a.m. to 12:30p.m.
JYOTHI BALAVIHAR STEEL PLANT
Sector-9, Ukkunagaram, Vizag.
Exam Timings: 2:00p.m. to 4:30p.m.
ascent CLASSES
Focussing on IIT-JEE & NEET
Opp. Sampat Vinayaghar Temple Vizag - 03. Ph: 0891- 2556015
9704004847 / 8897342167
6303213908 / 9948274565
10th Completed students can apply

'జగనన్నే మా భవిష్యత్'కు ప్రజా మద్దతు

- దేశ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా మెగా పీపుల్స్ సర్వే
- వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పంచకర్ల రమేష్‌బాబు



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పంచకర్ల రమేష్‌బాబు. చిత్రంలో సచివాలయ, గృహసారథుల ఉత్తరాంధ్ర కోఆర్డినేటర్ హర్షవర్ధన్‌రెడ్డి, మేయర్ హరి వెంకట కుమారి, ఎమ్మెల్సీలు వంశీకృష్ణ, వరుదు కల్యాణి, ఎమ్మెల్యేలు వాసుపల్లి, తిప్పల నాగిరెడ్డి, పార్టీ నేతలు

సాక్షి, విశాఖపట్నం: 'జగనన్నే మా భవిష్యత్తు.. మా నమ్మకం నువ్వే జగన్'.. దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ కార్యక్రమంగా నిలిచిపోతుందని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు పంచకర్ల రమేష్‌బాబు పేర్కొన్నారు. గత వారం రోజులుగా నిర్వహిస్తున్న మెగా పీపుల్స్ సర్వేకు విశేష స్పందన లభించిందన్నారు. శనివారం మద్దిలపాలెంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఇంతకుముందు ఎన్నడూ ఏ నాయకుడు ధైర్యంగా ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకున్న దాఖలాలు లేవన్నారు. ఈ వారం రోజుల్లో 64 లక్షల ఇళ్లకు వెళ్లాం.. 49 లక్షల మంది పార్టీ ఇచ్చిన నంబర్‌కు కాల్ చేసి తమ మద్దతును తెలిపారన్నారు. సంక్షేమ కార్యక్రమాలపై ఎల్లో మీడియా తప్పుడు ప్రచారం చేసినా.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంపై రాష్ట్ర ప్రజలకు సంపూర్ణ నమ్మకం ఉందని స్పష్టం చేశారు. జగనన్న సచివాలయ, గృహసారథుల ఉత్తరాంధ్ర కో–ఆర్డినేటర్ హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఏడు రోజుల పాటు గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు ఏవిధంగా అయితే పనిచేశారో.. మరో ఆరు రోజులపాటు రెట్టింపు ఉత్సాహంతో 'జగనన్నే మా భవిష్యత్తు' మెగా పీపుల్స్ సర్వేలో పాల్గొనాలన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సునామీలో ప్రతిపక్ష పార్టీలు కొట్టుకుపోవడం ఖాయమన్నారు. నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి మాట్లాడుతూ మెగా పీపుల్స్ సర్వేకు ప్రజలు బ్రహ్మరథం పడుతూ మద్దతు తెలుపుతున్నారని చెప్పారు. ఎమ్మెల్సీలు ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్, వరుదు కల్యాణి మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటినీ మేనిఫెస్టోలో పొందుపరిచి నాలుగేళ్ల పాలనలో 98.5 శాతం అమలుచేసిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు తిప్పల నాగిరెడ్డి, వాసుపల్లి గణేష్‌కుమార్, నియోజకవర్గ సమన్వయకర్తలు కె.కె రాజు, అక్కరమాని విజయనిర్మల, నియోజకవర్గం పరిశీలకులు పసుపులేటి బాలరాజు, ఎస్.ఎ.రెహ్మాన్, క్రిస్టియన్ మైనారిటీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ జాన్ వెస్లీ, ముఖ్యనాయకులు కొండా రాజీవ్ గాంధీ, మిలీనియం శ్రీధర్ రెడ్డి, అల్లంపల్లి రాజబాబు, మొల్లి అప్పారావు, కె.వి.బాబా, మారుతి ప్రసాద్, సునీల్, తుల్లి చంద్రశేఖర్, జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షులు ఆళ్ల శివ గణేష్, బోని శివరామకృష్ణ, బొండా ఉమామహేశ్వర రావు, అప్పన్న, కార్పొరేటర్లు రెయ్యి వెంకట రమణ, జిల్లా నాయకుడు బొక్కర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ సిల్క్ ఎక్స్‌పో
సాంప్రదాయం | జీవన శైలి | పండుగ
చివరి 2 రోజులు
హోటల్ నోవాటెల్
బీచ్‌రోడ్, విశాఖపట్నం



M: 9441987009 ALL DEBIT & CREDIT CARDS ACCEPTED ENTRY FREE

జై బోలో హనుమాన్‌కీ..

- కనులపండువగా హనుమాన్ శోభాయాత్ర
- మార్మోగిన సాగరతీరం



నినాదాలు చేస్తున్న భక్తులు



బీచ్‌రోడ్డులో ర్యాలీగా వెళ్తున్న భక్తులు

బీచ్‌రోడ్డు : జై శ్రీరామ్.. జై హనుమాన్ నినాదాలతో సాగర తీరం మార్మోగింది. హనుమాన్ జయంతిని పురస్కరించుకొని విశ్వ హిందూ పరిషత్ దేశ వ్యాప్తంగా హనుమాన్ శోభాయాత్రను నిర్వహిస్తోంది. అందులో భాగంగా శనివారం హనుమన్ శోభాయాత్రను బీచ్‌రోడ్డులోని వైఎస్సార్ విగ్రహం నుంచి ఆర్కేబీచ్ వరకు నిర్వహించారు. భక్తులు శ్రీరాముడు, లక్ష్మణుడు, సీతా, హనుమాన్ వేషధారణలతో శోభాయాత్రలో పాల్గొన్నారు. మరో వైపు కోలాటాలు, వివిధ రకాల నృత్యాలతో శోభాయాత్ర జాతర వాతావరణాన్ని తలపించింది. ఈ శోభయాత్రలో రాజ్యసభ సభ్యుడు జీవీఎల్ నరసింహారావు పాల్గొని హనుమాన్ విగ్రహాన్ని భుజాలపై మోశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హనుమాన్ శోభాయాత్ర ఏ పార్టీకో చెందినది కాదని ఇది హిందూవుల అందరూ కలిసి జరుపుకుంటున్న శోభాయాత్ర అన్నారు. ఇప్పటికే రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో విజయవంతంగా ఈ శోభాయాత్ర ముగిసిందన్నారు. విశాఖలో కూడా భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని యాత్రను విజయవంతం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనడంతో ఎటువంటి ఇబ్బంది లేకుండా పోలీసు పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు.



మహిళ భక్తులు



ర్యాలీలో డ్యాన్సులు వేస్తున్న భక్తులు



ఆకట్టుకున్న భక్తుల వేషధారణలు

వడగాడ్పులు మరికొన్నాళ్లు!


మరింత ఉధృతమైన ఉష్ణతీవ్రత



సాక్షి, విశాఖపట్నం: భానుడు రోజురోజుకు నిప్పులు కక్కుతున్నాడు. ఉష్ణతీవ్రతను పెంచుతున్నాడు. కొద్ది రోజుల నుంచి విశాఖలో సాధారణానికి మించి నాలుగైదు డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దీంతో కొన్నిచోట్ల వడగాడ్పులు, మరికొన్ని చోట్ల తీవ్ర వడగాడ్పులు వీస్తున్నాయి. గడచిన మూడు రోజులకంటే శనివారం ఉష్ణోగ్రతలు మరింతగా పెరిగాయి. శుక్రవారం విశాఖలో 41.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. శనివారం జిల్లాలో అత్యధికంగా పద్మనాభం మండల కేంద్రంలో మరింత అధికంగా 41.76 డిగ్రీలు, సింహాచలంలో 41 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత రికార్డయింది. ఇంకా నగరంలో పలు చోట్ల 40–41 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. దీంతో శనివారం కూడా జిల్లాలో పలు ప్రాంతాల్లో వడగాడ్పులు వీచాయి. వీటి ధాటికి జనం అవస్థలు పడ్డారు. మరోవైపు రానున్న మూడు రోజుల పాటు ఉష్ణోగ్రతలు కొనసాగుతాయని, వడగాడ్పులు వీస్తాయని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఇళ్లలో ఉండడానికే ప్రాధాన్యతనివ్వాలని, తప్పనిసరి పరిస్థితుల్లో బయటకు వస్తే గొడుగులు, టోపీలు వంటివి ధరించి వడగాడ్పుల నుంచి ఉపశమనం పొందాలని సూచిస్తున్నారు. మంచి నీళ్లు, కొబ్బరినీళ్లు వంటివి సేవించడం వల్ల ప్రయోజనం ఉంటుందని చెబుతున్నారు.

ఉష్ణోగ్రతలు ఇలా.. (డిగ్రీలలో)

ప్రాంతం	ఉష్ణోగ్రత
పద్మనాభం	41.76
నావల్ వార్ఫ్	41.46
ఎయిర్‌పోర్టు	41.40
సింహాచలం	41.10
మహారాణిపేట	40.0
గాజువాక	40.0
గంభీరం	39.6
గంగవరం	38.5




HURRY! GRAB
THE AWESOME
COLLECTIONS
HI LIFE
EXHIBITION
Fashion | Style | Decor | Luxury
Over 150 renowned designers
LAST DAY TODAY
NOVOTEL
VARUN BEACH, VISAKHAPATNAM
10 am - 8 pm | Valet Parking | Entry fee Rs.50

సునాబెడా జట్టు విజయం



పోటీలను ప్రారంభిస్తున్న సీపీ త్రివిక్రమ్ వర్మ

విశాఖ స్పోర్ట్స్ : ఆహ్వాన ఫుట్‌బాల్ పోటీలు శనివారం రైల్వే స్టేడియంలో ప్రారంభమయ్యాయి. పోటీలను నగర పోలీసు కమిషనర్ త్రివిక్రమ్ వర్మ ప్రారంభించారు. విశాఖ ట్రోఫీ పేరిట ప్రొఫెషనల్ ఫుట్‌బాల్ సూపర్‌లీగ్ సంఘం ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహిస్తున్నారు. ఈటోర్నీలో 16 జట్లు నాలుగు పూల్స్‌లో ఫ్లడ్‌లైట్ల వెలుతురులో తలపడనుండగా 23వ తేదీన ఫైనల్ జరగనుంది. విన్నర్‌కు లక్ష, రన్నరప్ రూ.50 వేలు ప్రోత్సాహకాన్ని అందజేస్తున్నారు. ప్రారంభ మ్యాచ్‌లో సునాబెడా జట్టుతో బ్లూస్టార్స్ జట్టు తలపడింది. ఆటముగిసే సమయానికి ఇరుజట్లు 2–2 గోల్స్ చేశాయి. దీంతో విజేతను నిర్ణయించేందుకు పెనాల్టీ షూటౌట్ నిర్వహించగా సునాబెడా 4–2తో విజయం సాధించింది.



IN LOVING MEMORY
Dr Pasumarthi Satyanarayana Murthi.
MBBS (AMC). FRCS (Edin. UK).FIMSA.
Director,
Amrutanjan Health Care Ltd.
A Glorious life that touched countless hearts.
Vaikuntha Samaradhana at 12 Noon at our residence on 19-4-2023
DOB: 11/8/1934 DOD: 9/4/2023.
Contact : 7093018605

పాలిసెట్ దరఖాస్తుకు 30 వరకు గడువు

మురళీనగర్ (విశాఖ ఉత్తర): పాలిసెట్‌కు ఈ నెల 30వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని అధికారులు తెలిపారు. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రయివేటు పాలిటెక్నిక్ కాలేజీల్లో 2023–24 విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు నోటిఫికేషన్ గత ఫిబ్రవరిలో విడుదలైంది. చాలా మంది విద్యార్థులు పది పరీక్షలు పూర్తయిన తర్వాత దరఖాస్తు చేయాలని భావించారు. ప్రస్తుతం పరీక్షలు పూర్తయినందున విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని అధికారులు కోరుతున్నారు. పాలిసెట్ మే 10వ తేదీన నిర్వహిస్తారు. పదోతరగతి పరీక్షలు రాసినవారు, ఇప్పటికే పదోతరగతి పాసైనవారు పరీక్ష రాయవచ్చు. దరఖాస్తు చేయాలనుకునే వారు ఆధార్‌కార్డు, ఫొటో, పదో తరగతి హాల్ టికెట్ సిద్ధం చేసుకుని ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలి.

ఫీజు: ఓసీలకు రూ.400లు, ఎస్సీ/ఎస్టీలకు రూ.100లు

వెబ్‌సైట్ : https://sbtet.ap.gov.in/APSBTETలో వివరాలు తెలుసుకోవచ్చు.

17 నుంచి పాలిటెక్నిక్ ఉచిత శిక్షణ

జిల్లాలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీల్లో పదో తరగతి విద్యార్థులకు పాలిసెట్ ఉచిత శిక్షణకు ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ కమిషనరు సి.నాగరాణి ఆదేశాల మేరకు విద్యార్థుల్లో పాలిటెక్నిక్ విద్యపై ఆసక్తి కలిగించే విధంగా ఈ ఏర్పాట్లు చేశారు. ఈనెల 17వ తేదీ నుంచి మే 9వ తేదీ వరకు ప్రతి ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో శిక్షణ తరగతులు ప్రారంభమవుతాయని కంచరపాలెం ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీ ప్రిన్సిపాల్ జీవీవీ సత్యనారాయణమూర్తి, కంచరపాలెం ప్రభుత్వ కెమికల్ ఇంజినీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వెంకటరమణ తెలిపారు. ప్రతి రోజూ ఉదయం 9.30గంటల నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకు శిక్షణ తరగుతులు ఉంటాయని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వెంకటరమణ, డిపార్టుమెంటు హెడ్‌లు డాక్టర్ బీవీ లక్ష్మణరావు, డాక్టర్ ఎస్.ప్రశాంతకుమారి, సీహెచ్ జయప్రకాష్‌రెడ్డి, డి.దామోదర్, అధ్యాపకులు డాక్టర్ కళావతి, జ్యోతి పాల్గొన్నారు.



ఉచిత శిక్షణ తరగతులు పోస్టర్ ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటరమణ

ఖైదీల సంక్షేమంపై చర్చ



మాట్లాడుతున్న జైల్ సూపరింటెండెంట్ రాహుల్

ఆరిలోవ (విశాఖ తూర్పు): విశాఖ కేంద్ర కారాగారంలో శనివారం అధికారేతర సభ్యుల సమావేశం నిర్వహించారు. కేంద్ర కారాగారంలో ఐదుగురు అధికారేతర సభ్యుల కమిటీ ఉంటుంది. ఈ సభ్యులను రెండేళ్లకొకసారి నియమిస్తారు. ఇటీవల కొత్త సభ్యులను జైల్ అధికారులు నియమించారు. వీరు శనివారం జైల్ సూపరింటెండెంట్ ఎస్.రాహుల్ ఆధ్వర్యంలో సమావేశమయ్యారు.. జైలులో జరిగిన, చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, ఖైదీల సంక్షేమం తదితర అంశాలపై చర్చించారు. కొత్త సభ్యులు జైలు అభివృద్ధి కోసం సలహాలు, సూచనలు చేశారు. సమావేశంలో జైలు అదనపు సూపరింటెండెంట్ ఎం.వెంకటేశ్వర రావు, డిప్యూటీ సూపరింటెండెంట్ పి.ఎస్ రామచంద్రరావు, అధికారేతర సభ్యులు చెమ్మలపాటి సూర్యనారాయణ శేఖర్, సాధనాల బాల సత్య సాయినాథ్, డాక్టర్ ఎస్.సామియుల్ల, సుధాంగి గీతా నారాయణన్, తురుముల్ల సుధాకర్ పాల్గొన్నారు.

పలు రైళ్లు రద్దు

తాటిచెట్లపాలెం (విశాఖ ఉత్తర): ఈస్ట్‌కోస్ట్‌రైల్వే, వాల్తేర్ డివిజన్, రాయగడ- విజయనగరం లైన్, జిమిడిపేట-కూనేరు స్టేషన్‌ల మధ్య జరుగుతున్న మూడో లైన్ పనుల నిమిత్తం ఈ మార్గంలో ప్రయాణించే పలు రైళ్లు ఆయా తేదీలలో రద్దు చేస్తున్నట్లు వాల్తేర్ డివిజన్, సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఏకే త్రిపాఠి తెలిపారు.

రద్దు చేసిన రైళ్లు...

విశాఖలో ఆది,సోమవారాల్లో బయల్దేరే విశాఖ- రాయ్‌పూర్ (08527) పాసింజర్ స్పెషల్, రాయ్‌పూర్‌లో ఆది,సోమవారాల్లో బయల్దేరే రాయ్‌పూర్- విశాఖ (08528) పాసింజర్ స్పెషల్, విశాఖలో ఆది,సోమవారాల్లో బయల్దేరే విశాఖ- కోరాపుట్ (08545) పాసింజర్ స్పెషల్, కోరాపుట్‌లో ఆది, సోమవారాల్లోబయల్దేరే కోరాపుట్-విశాఖ (08546) పాసింజర్ స్పెషల్ రద్దు చేశారు. విశాఖలో సోమవారం బయల్దేరే విశాఖ-కోరాపుట్ (18512) ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్, కోరాపుట్‌లో 18న బయల్దేరే కోరాపుట్-విశాఖ (18511) ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ రద్దు, గుంటూరులో సోమవారం బయల్దేరే గుంటూరు-రాయగడ(17243) ఎక్స్‌ప్రెస్ రద్దు చేశారు. రాయగడలో ఆది,సోమవారాల్లో బయల్దేరే రాయగడ-గుంటూరు (17244) ఎక్స్‌ప్రెస్ రద్దు చేశారు.

హైదరాబాద్‌లో ఈనెల 16,18,19 తేదీలలో బయల్దేరవలసిన హైదరాబాద్ - షాలిమార్ (18046) ఈస్ట్‌కోస్ట్ ఎక్స్‌ప్రెస్ , షాలిమార్‌లో ఈ నెల 17,19,20 తేదీలలో బయల్దేరవలసిన షాలిమార్ - హైదరాబాద్(18045) ఈస్ట్‌కోస్ట్ ఎక్స్‌ప్రెస్ రద్దు చేశారు.

సంబల్‌పూర్-కోయంబత్తూర్ మధ్య వీక్లీ స్పెషల్స్

సంబల్‌పూర్-కోయంబత్తూర్-సంబల్‌పూర్ (వయా దువ్వాడ) మీదుగా వీక్లీ స్పెషల్ రైళ్లు నడుపుతున్నట్లు వాల్తేర్, సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఏకే త్రిపాఠి తెలిపారు.

సంబల్‌పూర్-కోయంబత్తూర్(08311) వీక్లీ స్పెషల్ ఎక్స్‌ప్రెస్ ప్రతీ బుధవారాల్లో సంబల్‌పూర్‌లో ఉదయం 10.55గంటలకు బయల్దేరి అదేరోజు రాత్రి 8.43గంటలకు దువ్వాడ చేరకుంటుంది. అక్కడ నుంచి 8.45గంటలకు బయల్దేరి మరుసటిరోజు గురువారం రాత్రి 9.40 గంటలకు కోయంబత్తూర్ చేరుకుంటుంది. ఈ రైలు ఈ నెల 19 నుంచి జూన్ 26 వరకు నడుస్తుంది. తిరుగు ప్రయాణంలో కోయంబత్తూర్-సంబల్‌పూర్ (08312) వీక్లీ స్పెషల్ కోయంబత్తూర్‌లో ప్రతీ శుక్రవారం మధ్యాహ్నం 12గంటలకు బయల్దేరి మరుసటిరోజు శనివారం మధ్యాహ్నం 12.08గంటలకు దువ్వాడ చేరుకుంటుంది. అక్కడ నుంచి 12.10గంటలకు బయల్దేరి శనివారం రాత్రి 9.15గంటలకు సంబల్‌పూర్ చేరుకుంటుంది. ఈ రైలు ఈ నెల 21 నుంచి జూన్ 30వ తేదీ వరకు నడుస్తుంది.

25న శ్రీశ్రీపై క్విజ్ పోటీ

సీతంపేట: జిల్లా పరిషత్ జంక్షన్‌లో ఉన్న అంకోసా హాల్‌లో ఈనెల 30న శ్రీశ్రీ జయంతి ఉత్సవం నిర్వహించనున్నట్లు విశాఖ రసజ్ఞ వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ జి.రఘురామారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అదే రోజు సాయంత్రం 6 గంటలకు ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో శ్రీశ్రీ జీవితం, వారి సమగ్ర సాహిత్యంపై క్విజ్ పోటీ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జూనియర్స్, సీనియర్స్ విభాగాల్లో పోటీలు ఉంటాయన్నారు. విజేతలకు బహుమతులు ఈనెల 30న అంకోశాలో జరగనున్న శ్రీశ్రీ జయంతి వేడుకల్లో అందజేస్తామన్నారు. పోటీలో పాల్గొనదలచిన వారు వాట్సాప్ ద్వారా (9885188431, 94413 44365) ఈ నెల 20వ తేదీలోగా రిజిస్టర్ చేసుకోవాలన్నారు.

సండే క్లాసిఫైడ్స్ సాక్షి

Education

MUSIC CLASSES
■ విజయలక్ష్మి సంగీత నిలయం : కీబోర్డ్ and Other Instruments నేర్పబడును. Vocal practice నేర్పబడును. మ్యూజిక్ టీచర్ : కోకిల ప్రసాద్ గారు. ఫోన్ : 96183 25084 [V- 776909]

TUITIONS
■ పాలిటెక్నిక్ ఎంట్రన్స్ కోచింగ్ (Polycet) మరియు EAMCET కోచింగ్ ఇవ్వబడును. ద్వారకానగర్, విశాఖపట్నం. ఫోన్ : 93470 46569 [V- 3046]

Real Estate

COMMERCIAL SPACE FOR SALE
■ For Sale - Commercial Luxury Hotel Apartment @ Bheemili Beach Front - East facing - 5 Floors. Contact : 98666 99996 [V- 10306]

FLAT FOR SALE
■ 2BHK 1070 Sft. N/F Flat for sale at good locality. Facing Kailasagiri Hills, Sector-8, MVP Colony. 2 Baths with Wooden Cupoards. Ph : 80080 56275 [V- 10437]

■ Luxury Flat For Sale 3 BHK at Kommadi 1345 Sft E/F, 1290 W/F Near Madhurawada. Cont : 98487 98168, 95333 97115, 93912 76529 [V-1823]

■ Highway facing N/F and E/F 3 BHK 1350 Sft. 2 BHK 1025 Sft Flats for sale at Vellanki, Anandapuram with lift, Gen, Car Park. Ph : 99666 71599, 90591 48254 [V- 10307]

■ కొత్త 2 BHK గాజువాక మరియు వేపగుంట with Car Parking, Generators- 41L, 2 BHK, కంచరపాలెం – 21L, 41L. Cont : 89779 99861, 95507 92290 [V-1820]

■ Fully Furniture 2 Bed Room Flat near Kommadi Jn. 850 Sft. East Facing, Near Madhurawada, 30 Laks Negotiable. Ph : 96400 99883 [V-776855]

■ Narasimha Nagar Nr. Rythu Bazar, 2 BHK New Flats 1235 Sft, E/W Facing Vasthu with All Amenities. Very Reasonable price. Cont : 81065 88099 [V- 3053]

■ Near Yendada More Super Market Flat No. 502, 1350 Sft. 3BHK / Semi Furnished, A/c, Chimney, Gyeser, Kids Bed for sale. Ph : 95058 59934, 92466 74441 [V- 775241]

■ 3 BHK E/F 1750 Sft. 5th Floor Kommadhi Gayatri College, 1 BHK 600 Sft N/F Tagarapuvalasa, Nr. NH-5, 5th Floor. Ph : 98481 99093, 98491 57288 [V- 5690]

■ మురళీనగర్ NGGO's కాలనీ బస్‌స్టాప్ దగ్గరలో రూ. 56 లక్షలకే 2BHK ఫ్లాట్ అమ్మకం. 1170 SFT, కార్ పార్కింగ్, లిఫ్ట్, జనరేటర్. ఫోన్ : 88941 99419 [V-1826]

■ Flat For Sale at Vizag Health City 2 BHK, East Facing, Lift, Car Parking, Loan Available. Cost-45 Lac., 960 Sft, Pragathi Nagar. Ph : 99669 11795, 75692 45505 [V- 775192]

■ 2 BHK (GF) 55 Sqyds Share 625 Sft. Flat S/F 40 Feet Road Near Govt. Hospital and Purushottapuram Bus Stop. 30 Lakshs. Ph : 98486 51816 [V- 776919]

FLATS FOR SALE
Flat for sale, East Facing 1350 Sft. Near Union Bank, P.M.Palem 2nd Bus Stop, Vizag.
98483 12619
93933 89389

3BR FLAT FOR SALE
3 BHK 1400 Sq.ft 10 yrs Old Flat with Wood Work, 3 Ac's & Furniture For Sale. NSN Towers, Allipuram, Vizag.
77802 47072
98490 32028

FLAT FOR SALE
1200 Sft, 2 BHK E/F at Tagarapuvalasa.
OPEN PLOTS FOR SALE at Sabbavaram. (No Brokers)
98490 14946, 94404 17383

FLATS FOR SALE
2 BHK, 1225 Sft & 1110 Sft.
NEW FLATS
VAISAKHI SKYLINE
YANDADA, VIZAG.
8184815118
8520957200

ICONICA GRANDE LUXURY GATED COMMUNITY
in 17 Acres
only 138 VILLAS
(VILLAnoV-54) North Entrance 3465 sft
Visit our site in Google/Youtube
ICONICA GRANDE@ MADHURAWADA
9856621234, 99084 83664

■ 3BHK 1350 Sft. North facing One Flat per floor, Ready to Occupy, Nr. Greenpark Hotel, Maharanipeta, For sale. Ph : 99590 21055 / 99590 21056 [V- 2703]

■ Dlx. Flat for sale, 1110 Sft. 2 BHK E/F, W/F, Nr. Sujathanagar, Very Close to BRTS Road, Ready to occupy. Contact : 98666 66900, 97003 67967 [V- 10379]

■ Vizag Lawsons Bay Colony Opp : Shanthi Ashram Used Flat 2 BHK 880+80 Sft. UDS 30 Sqyds fuly Furnished. 66 Lakhs No Bargain. Ph : 90001 15678, 99598 88822 [V- 10425]

■ 560 Sft. 2 BHK E/F, Two Wheeler Parking 9 Ft. Road. Backside of GVMC Board School Harijan Street Allipuram. Ph : 91215 38353. At Lowest Price [V- 5670]

■ Sale - Sale At Kommadi 2BHK & 3 BHK, 1840 Sft. (No GST & Amenities Charges) @ 4600/- Sft. At Markikavalasa, 1280 Sft. 2BHK with Furniture (60 L). Ph : 73965 85713 [V- 619]

■ Madhurawada 1750 Sft Flats P.M.Palem, 1st Bus Stop, Sankitaka College Road, Ready to accupy. Ph: 9440129192, 9615566666. [C-781469]

FOR SALE
■ విజయనగరం జిల్లాలో తాటిపూడి దగ్గర తారురోడ్డుకు అనుకొని కొబ్బరితోట, మామిడి తోట, సెంట్లులో అమ్మకమునకు కలదు. సెల్: 9440193463, 9550329507 [S-1156440]

■ Sale- Flat-3 BHK Duplex Penthouse Furnished, Sea Facing, Total Area - 3000 Sqft. Beach Road Ph No- 9542352229 / 9437189609 [WB-369]

HOUSE FOR SALE
■ N/E Corner 2 Floors + Pent House 222 Sq. Yds; 8 BHK, 3 Shop Car Parking, 50K Rents, Kapparada, Kancharapalem, Ph : 93931 01278, 80744 36484 [V- 10411]

LAND FOR SALE
అన్నవరం రైల్వేస్టేషన్ నుండి 13 Kms. దూరంలో జీటీరోడ్ నందు సర్వే నెం. 203-3 భాగ్యశ్రీ మరియు సాయిరాం రొయ్యల హేచరీస్‌ని ఆనుకొని ఉన్న 2.67 ఎకరాల భూమి అమ్మకమునకు కలదు.
73822 47459

BANK SPACE for LEASE / RENT
1500 sq.ft. Nationalised Running BANK Premises with Strong Room / Cabins, ATM Provision at BC Road. (Main Road) GAJUWAKA, VISAKHAPATNAM
READY TO OCCUPY
Most Suitable for BANKS & CORPORATE OFFICES.
98661 59300

■ గోపాలపట్నం, వెంకటాపురం, సాయినగర్‌లో 167 చ॥గ॥ల్లో 2 అంతస్తుల ఇల్లు అమ్మకమునకు కలదు. వెంటనే సంప్ర. ఫోన్ : 94405 24804, 94938 03220 [V- 10439]

■ Judge Court ప్రక్కన ప్రకాశరావుపేట ఏరియాలో 180 Sqy. ఇల్లు కలదు. ఫోన్ : 96763 24178, 92478 97294, [V- 775199]

■ Duplex Villas For Sale at Anakapalli Near Amal Collage. Anandini Home & "Price" Start From 45 Laks Onwords Including GST. Contact : 70138 77535, 98480 39898. [V- 780428]

■ గోపాలపట్నం బంక్ దరి RR వెంకటాపురం మెయిన్ రోడ్డుకి ఆనుకొని పవర్ ఆఫీసు ఎదురుగా కమర్షియల్ 111 గజాల్లో రెండవ ఫ్లోర్లు E/F ఇల్లు అమ్మకం. అద్దె ఇరవై వేలు వుంటుంది. ఫోన్ : 73370 05029 [V- 10410]

LAND FOR SALE
■ 1.30 Acre Land, 40Ft BT Road, Land Atached to Layout @ Korada, Padmanabha Mandal 4 km to Highway. Ph : 94929 31969, 90326 30254 [V-4250]

■ 33 సెంట్లు 40 అడుగుల రోడ్డు లేఅవుట్ ఆనుకొని ఉన్నది. కొరాడ గ్రామం, పద్మనాభం మండలం, హైవేకి 4 కి.మీ. దూరంలో. ఫోన్ : 62811 62787 [V- 4213]

PLOT FOR SALE
■ 220, 300, 400 గజాల వుడా అప్రూవ్ స్థలము భోగాపురం హైవే సమీపంలో అత్యాధునిక డెవలప్‌మెంట్స్‌తో అమ్మకమునకు కలవు. సంప్రదించండి : 93941 43777 [V-1785]

■ Iconic Infra (HYD) విజయవాడ హైవే @ చౌటుప్పల్ RRR దగ్గరలో HMDA లేఔట్ & సాగర్ హైవే ఫేసింగ్ యాచారం DTCP ప్లాట్లు Nr. ఫార్మా సిటీ. ఫోన్ : 9154102338 [HA-10828]

■ వుడా & పంచాయతీ ప్లాట్స్ దేశపాత్రునిపాలెం ఇరువాడ లంకెలపాలెం 2500 నుండి 6000 మధ్యలో మరియు 50,000 నుండి అగ్రికల్చర్ ల్యాండ్ లభించును. ఫోన్ : 91542 33332 [V- 791065]

■ పెందుర్తి నుండి ఆనందపురం వెళ్ళే దారిలో జనచైతన్య లే అవుట్‌లో 320 గజాల స్థలం, ఇళ్ళకు దగ్గర్లో అమ్మకం. 50 లక్షలు. సెల్ : 98660 52773, 91829 48024 [V- 617]

■ కమర్షియల్ గాజువాక ఉదాకాలనీలో ఉడా ప్లాట్ 333 చ॥గ॥, 130 అ॥ల రోడ్డు, N/E కార్నర్, నియర్ టింపణి స్కూల్, Opp : శ్రీ చైత్ర హాస్పటల్. కళ్యాణమండపం, కాలేజి కొరకు ప్లాట్ ఫర్ సేల్. సంప్ర : 96036 26627, 81213 99496 [V- 2302]

■ పెందుర్తి - వెల్ఫేర్ కాలేజ్ వెనుక ఉడా 600 గ॥ N/F & సాయి బాలాజీ ఉడా 333 చ॥గ॥ S/W కార్నర్ స్థలంలు అమ్మకం. గజం 12,000/– రూ॥లు. ఫోన్ : 93908 46599 [V- 2301]

■ SVL Nagar, Erukunaidu Palem Village, VUDA Approved 400 Sqyds. E/F, Lankalapalem - Sabbavaram Raod Near to 6 lines Highway. Ph : 95058 59934, 92466 74441 [V- 775239]

VUDA PLOTS FOR SALE
PERAM'S WHITE FIELD & ELITE
at TAGARAPUVALASA, POLIPALLI & BHOGAPURAM
Rs. 21,999/- per Sq.Yd.
9030339797

PLOT FOR SALE
East Facing ★ 204 Sq.yds ★ Plot No.54
★ OAK Valley Phase -4 Layout
★ Beside OAKRIDGE School
★ Approved by VUDA Vide
★ L.P.No.88/2016
94404 86383

COMMERCIAL PLOT FOR LONG LEASE
Suitable for Gold Shop or Cloth Shop, North Facing, 3 Floors, 2700 Sft. Area, Near ABIDS Centre, Opp. to Police Circle, NARSIPATNAM
99593 65399

■ Madhuvani VUDA Approved 1000 Sqyds. W/F Near Santhapeta, L.Kota road for sale. Ph : 95058 59934, 92466 74441 [V- 775240]

■ పాపయ్యరాజుపాలెం, సుజాతనగర్ BRTS రోడ్డి 100 Mts. HP పెట్రోల్ బంక్ ఎదురుగా 93 గజాలు (14x60 డూప్లెక్స్ ప్లానింగ్) W/F స్థలం అమ్మకం, గజం 47,000/-. ఫోన్ : 85229 78149, 91333 42500 [V- 776926]

■ గాజువాక Y జంక్షన్ కమర్షియల్ 430 గ॥ 3 ఫ్లోర్స్, 186 గ॥ N/F, 220 గ॥ E/F, 167 గ॥ S/F, శ్రీనగర్ 110 గ॥ S/E కార్నర్, చినగంట్యాడ 266 గ॥ 351 గ॥ 35 ల॥కే ఇల్లు కలవు. SVR - 90008 15178 [V- 10438]

■ Kothavalasa 338 Sqyds North East Facing, 35 Lakhs 2 KM From Kothavalasa Bus Station, Opp : Z P Govt High School. Ph : 80196 26583, 74167 83255 [V-776924]

■ GVMC గాజువాకలో 116 గజాలు 5 లక్షలకే, 24 బిట్లు గలవు. స్టీల్‌ప్లాంట్‌కి 7 కి.మీ లో బస్సు, స్కూలు, ఇల్లులు కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్. EMI కలదు ✆ : 73864 14017 [V- 794454]

■ 712 Sq.yds inside Layout DTCP On NH-16 in Bhogapuram, Near Nathavalasa Toll (Near Bhogapuram International Airport. Owner : 86185 45423, 95350 16500 [V- 775213]

■ ఆనందపురం - పెందుర్తి 6 లైన్స్ రోడ్‌కి ఆనుకొని శొంఠ్యాంలో 100 గజాలు & 250 గజాలు లే అవుట్ బిట్లు అమ్మబడును. సంప్ర : 78937 65837 [V-776915]

■ భీమిలి - పాలిటెక్నిక్ కాలేజ్ దగ్గర LA Layout లో 176 చ॥గ॥ ప్లాట్ West Facing తారు రోడ్డు కలిగి. చ॥గ॥ 16500/– ✆ : 98662 81672, 90143 35270 [V- 10426]

■ ఆనందపురం దగ్గర VUDA అప్రూవ్ 130 మరియు 200 చ॥గ॥ 40 Ft. రోడ్లతో వెంటనే ఇంటిని కట్టుకొనుటకు అనువైన స్థలాలు అమ్మబడును. సంప్ర : 94625 55999 [V- 2634]

■ తగరపువలస సామయ్యవలస LP : జానకి రామ లే అవుట్ 503 చ॥గ॥ తారు రోడ్డు East Facing can get Bank Loan up to 8000/- per Sqyd. ✆ : 98662 81672, 90143 35270 [V- 10427]

■ భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ నవరవెల్లి హైవేకి దగ్గరలో అన్ని డెవలప్‌మెంట్స్‌తో వుడా అప్రూవ్ ఇండ్ల స్థలములు అమ్మకమునకు కలవు. లోన్ సదుపాయం కలదు. ఫోన్ : 63013 06593 [V- 5675]

■ తగరపువలస, కొత్తవలస ఏరియాల్లో తక్కువ ధరలలో వెంటనే ఇల్లు నిర్మించుకునే వీలుగా ఇళ్ళ స్థలాలు అమ్మకంనకు కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్. సంప్ర : 90008 12276 [V-618]

SITE FOR SALE
■ మధురవాడ అయోధ్యనగర్ వుడా లేఅవుట్‌లో పార్క్ ఎదురుగా 300 చ॥గ॥ నార్త్ ఫేషింగ్ స్థలం అమ్మకమునకు కలదు. (Direct Party) సంప్ర॥ 7981330986, 8886734632. [S-756443]

TO - LET
■ 1st Floor, 2nd Floor Each 1000 Sft. for Office, School, Coaching Center Gopalapatnam Petrol Bunk Jn. beside Gas Office. Ph : 92466 17000, 97003 67967 [V- 10428]

■ 3 Strate Rooms phorshion, ordanary flooring, 1st floor, Batchlors / Vegitarain family only, Seethammapeta. Ph : 92960 57726 [V- 778131]

■ 3BHK South Facing 2200 Sft Satya Chaman Apartment Sivajipalem, Near to AU Women's Engineering College & NH Way. Ph : 93913 80232 [V- 775238]

■ 2BHK, Newly Renovated Apt. for Rent at Swathi Apartments, Lawsons Bay Colony, Nr. Post office, Ph. 9742544850 [HA-00451]

■ 2BHK Flat For Rent, 1st Floor, S/F, 1050 SFT, With Car Parking at Nellamvepachettu, Dabagardens. Ph:9985106423, 9886429163 [HA-10727]

Services

BUSINESS OFFER
■ అద్భుత వ్యాపార అవకాశం! గ్యాస్ ప్రమాదాలను అరికట్టే సేఫ్టీ డివైస్ ప్రమోట్ చేస్తూ రో॥ 5000/– వరకు సంపాదించే అవకాశం, ఏరియా వైజ్ ఫ్రాంచైజీలకై సంప్ర: 9100532959 [H-797452]

FOR SALE
■ హోటల్ అమ్మకం: గోవాలో @ బాగ బీచ్ ప్రైమ్ లొకేషన్, 29 రూమ్స్, బార్ & రెస్టారెంట్ కాన్ఫరెన్స్ రూమ్. రూ. 35 కోట్లు బ్రోకర్స్ కూడా సంప్ర: 9881931111 [H-797458]

GOLD LOANS
■ లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 3047]

OLD AGE HOME
■ Elder Home గాజువాక & అక్కయ్యపాలెం వృద్ధుల ఆశ్రమం. వృద్ధులకు మంచాన వున్న వారికి మంచి వాతావరణం, ఆరోగ్యకరమైన భోజనం 24 గం॥ వైద్యసేవలు. హోమ్‌కేర్ సర్వీస్ కలదు. ఫోన్ : 87904 49799, 90103 92178 [V- 775194]

WEIGHT LOSS
■ 21 Days (Guarantee) Weight-Loss challange. Want to go from Large to Medium Size. Whatsapp : 95429 00432 [V-10443]

SOFA WORKS
■ KC HOME DECOR Sofa Repairs, Window Blinds, Head Boards, Maddilapalem, Vizag. Ph : 84999 22277 [V- 775236]

SEPTIC TANK CLEAN
■ విజయ్ సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ హైటెక్ మిషన్‌తో ఇరుగుపొరుగు వారికి ఎలాంటి దుర్వాసన లేకుండా 5 ని॥ల్లో క్లీన్ చేయబడును. ఫోన్ : 93931 55552, 96765 57552 [V-1829]

పైల్స్ ఫిస్టులా ఫిషర్స్ & వెరికోస్ వెయిన్స్
Dr. Y. రవికుమార్, MD (Homeo)
CMR సెంట్రల్ రోడ్, మద్దిలపాలెం, విశాఖపట్నం
77990 66789

HEALTH CARE
■ ఆయుర్వేద వైద్య శిబిరం డాక్టర్ లక్ష్మి MD., మధుమేహం, వృద్ధాప్యం, మహిళల ఆరోగ్యం, ప్రతీ ఆదివారం 11 గం॥ల నుండి 2 గం॥ల వరకు పోర్ట్ వెంకటరమణ కళ్యాణ మండపం భవనం, పాత పోస్టాఫీస్, వైజాగ్. ఫోన్ : 89784 94227, 73062 19696 [V- 10430]

Wanted

■ వృద్ధులను, బెడ్ పేషెంట్స్‌ను వారి ఇంటివద్దే ఉంటూ వారి అన్నిపనులను చూసుకొనుటకు ఆయాలు, కేర్ టేకర్స్, నర్సులు M/F కావలెను. జీతం :15-25K, VJA ✆ 94942 25282, 72070 72559 [B-018]

■ మా కంపెనీ LED బల్బులు మీ ఇంటి వద్దనే ఉండి ఫిటిచేసి ఇవ్వడం ద్వారా నెలకి 15,000–20,000 వరకు సంపాదించండి. వివరాలకై సంప్ర॥ 7815811791 [G-785743]

■ పెట్టుబడి, చదువు, వయస్సు, అనుభవంతో నిమిత్తం లేకుండా (స్త్రీ/పు) పార్ట్ / ఫుల్ వర్క్ చేస్తూ, నెలలోనే జీతంతో పాటు మీరు కొరుకొనే బైక్ తరువాత కారు, హౌస్ ఫారెన్ ట్రిప్ పొందుటకు సంప్ర : 79959 78849 [V- 775197]

■ Wanted Young Freshers to Join Immediately in Industry. Qlf : ITI, Diploma. Cont : 70954 43322, 91217 27722 [V-774452]

■ ప్రముఖ కార్పొరేట్ సంస్థ యందు పనిచేయుటకు మేనేజర్స్ కావలెను. M/F హౌస్‌వైఫ్స్, Rtd., VRS, టీచర్స్ కావలెను. F/P టైం శాలరీ & ఇన్సెంటివ్స్ కలవు. సంప్ర : 77023 85900 [V- 2300]

■ విశాఖపట్నం నందు లాడ్జిలో పనిచేయుటకు రిసెప్షనిస్టు (M), రూమ్‌బాయ్ (M) / హౌస్ కీపింగ్ (F) కావలెను. ఫోన్ : 92462 34599 [V- 2299]

■ Wanted JLS in Maths & Economics, Tele callers and Male Warden for Junior College in Vizag. Whatsapp resume to 73966 53357 [V- 10440]

■ Wanted female promoters / Telecaller and male marketing staff. Age 18+. Contact : 94937 00387 [V- 776925]

■ Wanted IIT/NEET Teachers we are looking for Maths, Physics, Chemistry and Biology Teachers to Teach IIT & NEET foundation and advanced to students in M.P. near Bhopal. Accomodation Provided. Ph : 99893 95453 [V- 1827]

■ ప్రముఖ బ్యూటీ సెలూన్ నందు పనిచేయుటకు 30 సం॥ల లోపు గల ఫిమేల్ Helpers కావలెను. Qlf : Inter, Sal : 18,000/-, స్థలం : విశాఖపట్నం. అనుభవం అవసరం లేదు. ఫోన్ : 73961 15231 [V- 775200]

■ Wanted Accountant M/F Tyre Sales and Services company. Location : Vellanki, Anandapuram. Ph : 96663 69198, 90597 29198 [V- 5688]

■ ప్రముఖ సెల్ షోరూమ్ కొరకు సేల్స్ ప్రమోటర్లు & మార్కెటింగ్ ఏజెంట్లు M/F కావలెను. వయస్సు : 18-35, విద్య : 10+, జీతం : 15,000/-+ కమిషన్ & హౌస్ కీపింగ్ & స్వీపర్ (ఆడవారు) కావలెను. ఫోన్ : 98483 80275, 80744 47933 [V-10441]

■ లేడీస్ హాస్టల్‌లో వార్డెన్‌గా మరియు ఇంటిపని, వంటపని చేయుటకు ఆడవారు కావలెను. ఉచిత వసతి + భోజనం. సీతమ్మధార, వైజాగ్. ఫోన్ : 78426 72506, 98481 96704 [V- 46446]

■ Plastic Wholesale Godownలో Packing and Supervisor గా పనిచేయుటకు Female Workers కావలెను. సంప్ర : 81436 64468 [V- 775171]

■ KGH ఆసుపత్రిలోని డైట్ క్యాంటీన్‌లో వంట చేయుటకు వంట మాస్టర్, అసిస్టెంట్ మాస్టర్, కటింగ్ మాస్టర్ మరియు భోజనం సరఫరా చేయుటకు కుర్రాళ్ళు కావలెను. సంప్ర : 83747 08764 [V- 775180]

■ రిసెప్షనిస్ట్ అర్జెంటుగా కావలెను. ఫుల్‌టైం / పార్ట్ టైం. శాలరీ నెగోషియబుల్. మద్దిలపాలెం & HB కాలనీ పరిసర ప్రాంతాల వారు కావలెను. ఫోన్ : 83175 04311 [V-459]

■ అనకాపల్లి మరియు విశాఖపట్నంలో పనిచేయుటకు సెక్యూరిటీగార్డ్స్ కావలెను. 12 గం॥ డ్యూటీకి జీతం : 10,000/-. + PF, ESI. వయస్సు : 22-45 సం.లు, Qlf : 10th Pass/Fail. ఫోన్ : 86395 10009, 77804 78285 [V- 1825]

■ బ్లౌజస్, శారీ ఫాల్స్ కుట్టడానికి - 1, లస్సీ, ఫ్రూట్స్ అమ్మడానికి-1, బొబ్బట్లు తయారీ చేయడానికి-1 కావలెను. on 50-50 పార్టనర్‌షిప్ లేక జీతం. ఫోన్ : 95819 83210 [V- 1821]

■ Required Duty Doctors for Clinic at Anadhapuram. Min Qualifications :- MBBS, Min exp :- 1 year in Emergency or General Practice. Min salary: 35k (added salary on each exp years). Timings : Mng 9.30- 01 pm, Evng : 06- 09pm. Contact Prop. 9912411123 [V- 776923]

■ వైజాగ్ అక్కయ్యపాలెం వృద్ధుల ఆశ్రమంలో పని చేయుటకు ఆయాలు మరియు వంట మనిషి కావలెను. మంచి జీతం కలదు. ✆ : 93473 10070 [V-775198]

■ S 3 గ్రూప్స్ సంస్థ నందు పనిచేయుటకు ఫీల్డ్ స్టాఫ్ (M/F) రికార్డ్స్ అసోషియేట్స్ (ఫిమేల్) MD to PA (Females), హౌస్ కీపింగ్ కావలెను. అర్హత : ఇంటర్ టూ పిజీ. శాలరీ : అర్హత బట్టి. బేసిక్ శాలరీ. 17,500/-. ఫోన్ : 97045 38022 [V-778129]

■ టెలీకాలర్స్ (F) కావలెను ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. సంప్ర : లక్ష్మి – 99491 29054 [V-1803]

■ Sales Engineer of Centrifugal Pumps / Industrial Products. 2 to 3 yrs. Experience Required for office located in Autonagar, Gajuwaka. Experience of Commercial building sales is also ok apply to Suresh@nuwayengg.com or Whatsapp. Resume to 99482 55665 [V- 5683]

తాజా వార్తల కోసం లాగాన్ అవ్వండి www.sakshi.com

■ SBI Life లో అడ్వైజర్ / సేల్స్ మేనేజర్‌గా చేయుటకు M/F కావలెను. Qlf : 10th - డిగ్రీ & Govt. & Pvt., Rtd., ఎంప్లాయిస్, బిజినెస్ పర్సన్స్, హౌస్ వైఫ్స్, Ex. సర్వీస్ మెన్స్ సంప్ర. PM : 30k - 50k. ఫోన్ : 90522 16662 [V-1822]

■ Vennela Security Agencies లో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. గాజువాక, షీలానగర్, బి.హెచ్.పి.వి, వ : 45 సం॥ అ : ఇంటర్, ఆకర్షణీయమైన జీతం కలదు. ఫోన్ : 72076 69925, 63032 56003 [V- 328]

■ GNM, ANM, MPHW, కుక్స్, వార్డ్ బాయ్స్, ఆయాలు, బెడ్‌సైడ్ అటెండర్స్, హెల్పర్స్ , వంట / టిఫిన్ మాస్టర్ కావలెను. @ వైజాగ్. వసతి + జీతం : 10–20వేలు. ఫోన్ : 92485 14644 [V-4200]

■ Viswasanthi EM High School, Bhattiprolu, Bapatla (Dt) 522256, A.P Wanted Qualified & Experienced faculty 1.for 6th & 10th classes (English, Maths, P.S, N.S) 2.IIT (Maths, P.S, N.S) 3.Experienced Principal Salary between 20,000 & 30,000 Contact to attend the demo & interview. 9490847464, 9121959402, 9490847456. Send Resume to vsemschool@gmail.com [G-779541]

■ హరేకృష్ణ హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం. జీ: 16K–18K, విజయవాడ ఫోన్ : 9640528899, 9640648899 [HA-57]

■ VL మానుఫాక్చరర్స్ నందు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, ఆటో డ్రైవర్స్ కావలెను. జీతం: 12,000–19,000/-. 6309241148, 6302892553 [G-6701]

■ వైజాగ్‌లోని ప్రముఖ బార్ & రెస్టారెంట్ నందు పని చేయుటకు వెయిటర్స్, క్లీనర్స్ కావలెను. అనుభవం బట్టి జీతం లభించును. సంప్రదించాల్సిన నెంబర్లు. 9642853963, 8985488486 [G-549]

■ విజయవాడలో A/c & Coolers రెంటల్ (towerac.com) కంపెనీకి A/c టెక్నీషియన్స్-3, దోస్త్ డ్రైవర్లు-3, హెల్పర్లు-5, 30సం.లోపు జీ: 18-25,000 ట్రైనింగ్/భోజనం/వసతి ఫ్రీ ✆ 90300 44646. [B-1165937]

రియల్టీ సమాచారం కొరకు లాగాన్ కండి www.sakshi.com

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రకటన గోరంత! స్పందన కొండంత !! సాక్షి క్లాసిఫైడ్స్ లలితానగర్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం - 16.

+ అద్దెకు
+ అమ్మకం
+ రియల్ ఎస్టేట్
+ ఫర్నీచర్స్
+ ఆటోమొబైల్స్
+ కంప్యూటర్స్
+ సర్వీసెస్
+ కావలెను

మీ ప్రాంతంలోని మా ప్రతినిధులను సంప్రదించండి:

మురళీనగర్, మాధవధార	: 90101 33346
NAD, కంచరపాలెం	: 90108 10033
గోపాలపట్నం, పెందుర్తి	: 70759 89701
సీతమ్మధార, ద్వారకానగర్	: 90100 55116
దాబాగార్డెన్స్, జగదాంబ MVP కోలనీ, మద్దిలపాలెం	90101 96663
గాజువాక	: 97059 33394

విశాఖపట్నం, అనకాపల్లి + అల్లూరి జిల్లా
నాలుగు లైన్లు రూ.475/-
అదనపు లైను రూ.100/-
+ 5% జి.ఎస్.టి. అదనం